


త్రిపురనేని గోపీచందు

హాస్పిటలు వార్డు. అంతా నిశ్శబ్దంగా ఉంటుంది. దూరాన నెమ్మది గడియారం టక్కు-మని శబ్దం వినిపిస్తూ వుంటుంది.

ఒకటి రెండుసార్లు ఒక స్త్రీ సన్నని మూలుగు. ఒకటి రెండుసార్లు బాధ ఓర్వలేని చిన్న ఏడుపు వినిపిస్తాయి.

మళ్ళీ నిశ్శబ్దం. టక్కు-టక్కు-మనే గడియారం ధ్వని మాత్రమే వినిపిస్తూ ఉంటుంది. అదీ దూరాన్నుంచి.

ఉండి-ఉండి మూలిగిన ఆ స్త్రీ పెద్దగా ఆహాకారం చేస్తుంది. మిగిలిన స్త్రీలు ఎవ్వరి ప్రక్కల్లో వారుండే "ఆ... పాపం, చొ, చొ, చొ" అని ఆశ్చర్యం, సానుభూతి చూపిస్తారు.

ఆ స్త్రీ "నర్సు!" అని కేక పెడుతుంది.

నర్సు గబగబా వొస్తున్న చప్పుడు.

నర్: ఏమండీ!

స్త్రీ: యీ బాధ భరించలేను నర్సు.... ఏడుస్తుంది.

నర్సు: ఊరుకోండీ....తగ్గిపోతుందిగా!

స్త్రీ: (బాధగా మూలుగుతూ) డాక్టరమ్మని పిలువు నర్సు!

నర్సు: అదిగో వస్తున్నారు.

డాక్టరమ్మ తొందరగా వస్తున్నట్లు బూట్లు చప్పుడు. ఆ స్త్రీ ఎక్కువ శబ్దం వినపడకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో బాధను నొక్కి పట్టి మూలుగుతూ ఉంటుంది.

స్త్రీ! నేను బ్రతుకను డాక్టరమ్మగారూ....చచ్చిపోతాను.

డాక్టరమ్మ: తప్పకుండా బ్రతుకుతావమ్మా....నీకు నూరేళ్ళాయుష్షు. సరేనా. ఇటు నావైపు చూడు.

ఆ స్త్రీ బాధతో ముక్కుతూ చూస్తుంది.

డాక్టరమ్మ: ఇక్కడా నొప్పి.

స్త్రీ: కొంచెం పైనండి.

డాక్టరమ్మ: ఇక్కడా?

స్త్రీ: ఆఁ.

డాక్టరమ్మ: ఇప్పుడేలా ఉంది?

స్త్రీ: మళ్ళీ మీ చేయి సోకగానే తగ్గిపోయినట్లే ఉంది డాక్టరమ్మగారూ!

డాక్టరమ్మ: ఏదీ నోరు తెరువు.

స్త్రీ: ఆఁ.

డాక్టరమ్మ: (మాత్రవేసి)మింగమ్మా! (స్త్రీ మింగుతుంది) ఆఁ....నర్సు....కాసిని మంచినీళ్ళివ్వు.

నర్సు: నోరు తెరవండి....(నీళ్ళు పోస్తుంది. ఆమె గుటకలేస్తుంది)

డాక్టరమ్మ: భగవంతుని తలచుకుంటూ. పడుకో అమ్మా! నిద్ర పడుతుంది. మెలకువ వచ్చేటప్పటికి నీకే బాధ ఉండదు.

మరొక స్త్రీ: (దూరాన్నుంచి) డాక్ట

రమ్మగారూ!....

డాక్టరమ్మ: వొస్తున్నానమ్మా! (నర్సుతో రహస్యంగా) ఈ పూట ఆమెకు ఎలా ఉంది?

నర్సు: ఈ పూట నార్మల్‌కు వచ్చిందండి. కానీ ఎందుకనో ఊరికినే కండ్ల వెంట నీరు పెట్టుకొంటూ ఉంది. ఏమడిగినా సమాధానం చెప్పదు.

డాక్టరమ్మ: కులాసాగా ఉందా?

మరొక స్త్రీ: నన్నెందుకు బ్రతికించారు?

డాక్టరమ్మ: నేను ఎంత వాన్నమ్మా బ్రతికించడానికి? భగవంతుడే నీ మీద దయ చూపాడు. నీవు బ్రతికి బయట పడ్డావు.

మరొక స్త్రీ: నాకు బ్రతకాలని లేదండి.

డాక్టరమ్మ: ఎందుకనమ్మా

మరొక స్త్రీ: బ్రతికి చేసేదేమీ లేదు గనుక.

డాక్టరమ్మ: అలా అనుకోకూడదమ్మా. ఎవరితో ఏం నెరవేర్చుకోడానికి భగవంతుడు జన్మింపజేశాడో మనం తెలుసుకో గలమా? బ్రతకటం మన ధర్మం. ఆ కోర్కెను నిరసించటం భగవదపచారమమ్మా.

మరొక స్త్రీ: మీకేం తెలుస్తుందండీ! మా బోటి వాళ్ళ కష్టాలు?

డాక్టరమ్మ: నిజమే అలా ఉండవచ్చు. ఎంత కష్టమో ఉంటేగాని జీవితం మీద ఇంత విరసన ఏర్పడదు. చూడమ్మా! నిన్ను ఎల్లుండి ఆస్పత్రి నుంచి రిలీజు చేస్తున్నాం. రిలీజు కాగానే వెళ్ళబోయే ముందు మా యింటికి ఒక్కసారి వచ్చి కనుపించమ్మా. తరువాత నీ యిష్టం వచ్చినట్లు వెళుదువుగాని. వస్తాను మరి.

(డాక్టరమ్మ వెళ్ళిపోతున్న బూట్ల చప్పుడు)

మరొక స్త్రీ: నర్సు.

నర్సు: ఏమండీ!

మరొక స్త్రీ: డాక్టరమ్మకు వివాహం అయిందా

నర్సు: లేదండీ.

మరొక స్త్రీ: ఊహూ. మరి ఇంటి దగ్గిర ఎవరెవరు ఉంటారు?

నర్సు: డాక్టరమ్మగారు చాలా మంది బీద పిల్లలను పోషిస్తూ ఉన్నదండీ. ఏవరన్నా కూడా సహాయం చేస్తూ ఉంటారు. ఇంటి దగ్గర కొంతమంది బీద పిల్లలతో పాటు వారి తల్లీ దండ్రీ ఉంటారు.

* * *

(డాక్టరమ్మ తల్లీ దండ్రీ ఆమెతో మాట్లాడుతూ ఉంటారు)

తండ్రి: అమ్మా, డాక్టరు చదివావు. ఇంతో అంతో చదివావు. పది మందితో అవుననిపించుకొన్నావు. ఇప్పటికయినా వివాహం సంగతి కాస్త ఆలోచించమ్మా.

డాక్టరమ్మ: లేదు నాన్నా. ఆ మాట ఎత్తకండి నేను వివాహం చేసుకోదలచ లేదు.

తల్లి: అల్లా అంటే ఎల్లాగే. మేము ముసలి వాళ్ళం అయ్యాము. నీ కడుపున నాలుగు కాయలు కాస్తే చూచి పోదామని ఉంది. ఎన్ని ఉంటే మాత్రం పిల్లలు లేని కొంప ఏం కొంపే.

డాక్టరమ్మ: పిల్లలు లేకపోవడమేమిటమ్మా! దిక్కు లేక అల్లాడి పోతూ నన్నాశ్రయించిన యీ బీద పిల్లలందరూ నా పిల్లలు కారూ? దీనావస్థలో విలపిస్తూ, నన్ను ప్రాణదానం చెయ్యమని అర్థించే రోగులందరూ నా పిల్లలు కారూ? పిల్లలు కారూ? పిల్లలకేం కొదువమ్మా?

తల్లి: ఎంత మందికి ఏ విధంగా సహాయం చేస్తేమాత్రం కడుపున పుట్టిన బిడ్డలగుతారా? వెర్రిదానా!

డాక్టరమ్మ: ఎందుకు కారమ్మా? వీళ్లకు సహాయం చెయ్యటంలోనే జన్మ తరించినట్లనిపిస్తుంది నాకు. యీ సేవలోనే ఆనందాన్ని పొందమని భగవంతుడు నిర్దేశించినట్లనిపిస్తుంది. ఏ ప్రాణికైనా ఇంత కంటే ఏమి కావాలమ్మా?

తండ్రి: అమ్మా! ఒకప్పుడు నీ వివాహానికి అంగీకరించలేదనే కోపంకొద్దీ అంటున్నావేమో! ఆనాటి పరిస్థితులనుబట్టి అన్నానమ్మా. సంఘంలో వస్తున్న మార్పులు గ్రహింపలేక అన్నాను. ఏదో పరువూ ప్రతిష్ఠ అనుకొని నీ శ్రేయస్సు కాంక్షింప లేకపోయాను తల్లీ. నన్ను క్షమించు.

డాక్టరమ్మ: అయ్యో నాన్నా ఎంత మాటన్నావు? ఇపుడు వెనక్కి తిరిగి చూచుకొంటే భగవంతుడు నాస్వభావాన్ని మానవసేవకు అనుకూలంగా తీర్చిదిద్ది పుట్టించాడని తేలిగ్గా తెలుస్తుంది నాన్నా. నా చిన్నతనం నువ్వు ఎరగం దేముంది? ఒక పరిస్థితిలో నీవు నా వివాహానికి అంగీకరింపలేదంటే భగవంతుని ఆదేశాన్ని అనుసరించావు నాన్నా. లేకపోతే మానవ సేవలో నాకింత ఆనందం ఎందుకు కనిపిస్తుంది? ఇంత పరమార్థం ఎందుకు గోచరిస్తుంది? నాన్నా, అమ్మా! నేను మిమ్ముల నొకటి ప్రార్థిస్తున్నాను. నాకు లభ్యమయిన యీ ఆనందాన్ని అభ్యంతర పెట్టకండి.

తండ్రి: నీ ఇష్టమమ్మా....

తల్లి; ఏదో ఆచారాన్ని బట్టి అంటున్నాంగాని, నీ కంటే మాకు ఎక్కువ తెలుసునే! నీ మనస్సుకు ఏది మంచిదని తోస్తే అదే చెయ్యమ్మా!

డాక్టరమ్మ: సంతోషంగా -అమ్మా, మిమ్ములను తల్లిదండ్రులుగా బడసి నా జన్మ చరితార్థమయింది.

దాసి: (ప్రవేశించి)మీ కోసం యారో వచ్చారు అమ్మగారూ. ఆఫీసు గదిలో కూకోపట్టి వచ్చా.

డాక్టరమ్మ: ఎవరు?

దాసి: ఆవిడగోర్ని మీరు ఈ నాడు రమ్మన్నారటగా అమ్మగోరూ....

డాక్టరమ్మ: (జ్ఞాపకంవచ్చి): అవును వస్తున్నా.

(ఆఫీసుగదికి బయలుదేరుతుంది)

(ఆఫీసుగది. ఆ మరో స్త్రీ కూర్చొని ఉంటుంది. డాక్టరమ్మ చిరునవ్వు నవ్వుతూ ప్రవేశిస్తుంది. ఆ మరో స్త్రీ మర్యాదపూర్వకంగా లేచి)

మరో స్త్రీ: నమస్కారం డాక్టరమ్మ గారూ!

డాక్టరమ్మ: నమస్కారం అమ్మ. కూచో. వంట్లో ఎలావుంది?

మరో స్త్రీ: బాగానే ఉన్నదండి.

డాక్టరమ్మ: మరిప్పుడయినా జీవితాన్ని గురించి నీ అభిప్రాయాలు మార్చుకున్నావా?

మరొక స్త్రీ: నన్ను బ్రతికించి మీ రేమాత్రం పుణ్యంకట్టుకోలేదని నా దృఢ విశ్వాసం.

డాక్టరమ్మ: ఎందుకమ్మా అంత నిస్పృహ?

మరొక స్త్రీ: ఆ మాట చెప్దామనే వచ్చానండి. మొట్టమొదట మీకు కనుపించకుండా వెళ్లిపోదామని నిశ్చయించుకొన్నాను. కానీ ఆలోచించిన కొద్దీ మిమ్ముల్ని కలసి వెళ్లకపోతే అది నా జీవితంలో తీరని బాధగా ఉండిపోతుందని అనిపించింది.

డాక్టరమ్మ: అలా ఎందుకనిపించిందమ్మా?

మరో స్త్రీ: మీరు పుణ్యమూర్తులు ఇతరుల కష్టాలను స్వీయకష్టాలుగా అనుభవింపగలిగిన శక్తిమంతులు. అందుకని నా కన్నీటిగాథను మీకు చెప్పకోకుండా వెళ్ళడం అసాధ్యమైంది. నా యిష్టం లేకుండానే కాళ్ళు ఇక్కడకు యీడ్చుకొని వచ్చినాయి.

డాక్టరమ్మ: కొన్ని కష్టాలను లేనిపోయిన ఊహలతో వృద్ధి చేసుకొంటామమ్మా. మనస్సును ఆ కష్టంమీద్దే కేంద్రీకరించి మరొకదారి కొరకు అన్వేషించక బాధలను ఎక్కువ చేసుకొంటూ ఉంటాము. అంతేగాని కరుణామయుడైన భగవంతుని సృష్టిలో బాధలకు నివారణోపాయా లంటూ ఉండకుండా ఎలా ఉంటుంది?



మరో స్త్రీ: (నిట్టూర్చి) నా కష్టం అటువంటిది కాదండీ....

డాక్టరమ్మ: ఏమిటమ్మా అది?

మరో స్త్రీ: చెప్పమంటారా!

డాక్టరమ్మ: నిర్వివాదంగా చెప్పు. నా కష్టంగా నాతోనే ఉండిపోతుంది. బయటకు పొక్కదు.

మరో స్త్రీ: నేను సహజంగా ఆవేశపరురాలనండీ.

డాక్టరమ్మ: ఆ విషయం నేను నిన్ను చూడగానే గ్రహించానమ్మా.

మరో స్త్రీ: అటువంటి స్వభావం కలదానిని అవటంవల్ల నా తల్లిదండ్రులు నా వివాహానికి ప్రయత్నాలు చేస్తున్నారని తెలిసినప్పటినుంచి దాంపత్య జీవితాన్ని గురించి ఎన్నో ఆశాసౌధాలను నిర్మించుకొంటూ వచ్చాను. తియ్యని కలలను కన్నాను. జీవితాన్ని ఒక తేనెవాకగా నడవడానికి ఎన్నో ఊహలను ఊహించాను. అది చిన్న విషయాలదగ్గర నుంచి నిస్పష్టమయిన నిర్ణయాలను ముందే చేసుకొని వాటిని అమలులోకి తేవడానికి ఉవ్విళ్ళూరుతూ కూర్చున్నాను. నేను కోరుకున్నట్లు అందమయినవాడూ. తెలివిగలవాడూ, చదువుకున్నవాడూ నాకు భర్తగా దొరికాడు. నా జీవితంకొన్నాళ్ళు నే నూహించినట్లుగానే గడిచిపోయింది. ఒక నాడు....

పోస్టు: సైకిలు బెల్లు కొడుతూ.... పోస్టుమన్.

మరో స్త్రీ: లోపలినుంచి వస్తున్నా.... వాకిట్లోకి వస్తుంది.

పోస్టు: అందిస్తూ.... ఉత్తరం అండీ మీ వారు కృపానిధిగారికి ఆఫీసు అడ్రసుకి ఒక ఉత్తరం వచ్చింది. ఆఫీసులో ఇవ్వమంటారా? మీరు తీసికొంటారా?

మరో స్త్రీ: వారు వచ్చే టైమయింది. ఇచ్చి వెళ్ళు.

ఉత్తరం ఇచ్చి పోస్టు బంట్రోతు వెళ్లిపోతాడు.

మరో స్త్రీ: ఎక్కడనుండి వచ్చిందీ చూస్తూ....సుధాదేవా?

సుధాదేవి....ఎవ్వరీమే? నేను ఎప్పుడూ విన్నట్లుగా లేదే వీరితో ఆమెకేం పని ఉత్తరం వ్రాసేపని ఉన్న యీమె ఎవ్వరో.

(ఆరాటం పట్టలేక చింపి చదువుతుంది.)

ప్రియా!

నిన్న పగలు రాత్రి నీ కోసం వొళ్ళంతా కన్నులు చేసికొని ఎదురు చూశాను. నీవు రాలేదు. వస్తానని మాట ఇచ్చి ఎందుకు రాకపోయావు? నీ భార్యా లలామను చూసుకొంటూ నన్ను మరచిపోయావనుకొంటాను. నీ భార్య అందకత్తె కాదన్నావు? తెలివి తక్కువది అన్నావు? మరి ఆమెతో నిన్ను వశపరచు

కొన్న ఆకర్షణ ఏమిటో భార్య అని కాబోలు. భార్య ఎటు: ంటి దయినా ఆమెను సుఖ పెట్టవలసిన బాధ్యత భర్త మీద ఉన్నదనే నైతిక ర్మం తూచా తప్పకుండా నెరరువే:న్నా వను కుంటాను.

నీ భార్య ఎటువంటి దయినా మన సంగతి ఆమెకు తెలియనీ యకు. ఎంతటి తెలివి తక్కువ వారైనా టువంటివి పసి గట్టి ప్రేమికుల జీవితాల విషపూరితం చెయ్యడంలో వారు నెర ణులు.

వచ్చే శనివారం నీవు తప్పకుండా రావాలి. నీ భార్యతో క్యాంపు వెడు తున్నానని చెప్పు. ఈ విషయాలలో నీకు నేను నేర్పవలసిందే ముంది: ఏం చెప్పినా నీ భార్యాలలామ: అనుమానం రానీయకు.

ఎంతకోపం వచ్చినా క చీరె కొని తీసుకు వెళ్తే భార్యలు ఉ ప కుంటారని చెప్పావుగదా: అంతగా అవసరం అను కుంటే ఇక్కడ మంచి కొట్టేటప్పుడు ఒక ర్రవికె గుడ్డ తీసికొని స్తావుగాని: నేనే కొని ఇస్తాలే.

నిన్ను విడిచి ఉండడ నాకు దుస్సా ధ్యమని తెలిసే ఎందుకు ఉపేక్ష చేశావు? శనివారం తప్పకుండ రా. నీ కోసం నీకు.నచ్చిన వెంకటగిరి రీ అంచు చీరె కట్టు కొని ఎదురు చ స్తుంటాను. ఏ పరిస్థితులల్లోనూ ఆశాభం ం కలిగించకు.

ఇట్లు

నీ హృదయేశ్వరి

సుధాదేవి.

ఆ. ఎంత అన్యాయ ం. వారు ఇటు వంటి వారా? ఇన్నాళ్ళ న ంచీ వారునన్ను మోసం చేస్తున్నారా? ఇక నా బ్రతుకు ఏం కాను: ఏడు స్తుంది.

కృపానిధి: ప్రవేశిస్తు :-సుధా? సుధా? చూచి - ఓ ఇక్కడ న్నావా? అలా వున్నావేం సుధా? ఎందుకు కన్నీరు పెట్టు కుంటున్నావు? చెప్పు సుధా....నాతో చెప్ప కూడనిదేముంటుంది?

పరొూకస్త్రీ; ఈ ఉత్తరం చదవండి; (ఉత్తరం ఇస్తుంది:)

(కృపానిధి ఉత్తరం చదివి అలాగే వుండిపోయాడు.)

పరొూకస్త్రీ: మాట్లాడరేం.

కృపానిధి: మాట్లాడవలసిన అవ సరం ఏముంది?

పరొూకస్త్రీ; ఇది నిజమేనా?

కృపానిధి; నిజమే.

పరొూకస్త్రీ; ఆమె మీకు హృదయే శ్వరేనా?

కృపానిధి : అవును.

పరొూకస్త్రీ: నా ఆశా సౌధాలన్నీ చిటి కెలో కూలిపోయినై ఒక్క క్షణం వుండలేక పోయాను. కన్న వారింటికి వచ్చి వేశాను. కొన్నాళ్ళు గడిపేసరికి అంతకు ముందు ఎంతో ప్రేమ పూర్వ కంగా చూస్తున్న నా తల్లి దండ్రులకు కూడ భారమైపోయాను. ఇరుగు పొరుగు అమ్మలక్కల సూటీ పోటీ మాటలు భరింప లేకపోయాను. ఆత్మహత్య చేసికోడానికి ప్రయత్నించాను. మీరు నన్ను బ్రతికిం చారు నన్ను బ్రతికించి ఎవ్వరికి లాభం చేకూర్చారో చెప్పండి డాక్టరమ్మ గారూ?

డాక్టరమ్మ: దీనికా అమ్మా. ఇంత బాధ పడటం? భగవంతుని వర ప్రసా దంగా లభించిన ఈ జీవితాన్ని తుద ముట్టించుకోడానికి ఇదా కారణం?

పరొూకస్త్రీ: మీకు అలాగే ఉంటుం దండి కష్ట సుఖాల నన్నిటినీ అధిగ మించిన త్యాగ మూర్తులు మీరు మీస్థాయి మా బోటి వాళ్ళకు రావటం సాధ్యమా చెప్పండి?

డాక్టరమ్మ: అది మన చేతుల్లోని పని. యీ ప్రపంచములో జరిగే సంఘ టనకూ ప్రయోజనం అనేది లేకుండా వుండదు. అలాగే మనిష్యుకు దించే కష్టానికి కూడా ప్రయోజనం వుంటుం దమ్మా కాక పోతే మన మనష్యులను ఏ విధంగా మలపడానికిగాను ఆ కష్టం సంభ వించిందో తెలుసుకొని తదను గుణంగా ప్రవర్తించి జీవిత లబ్ధిని పొందాలి.

మరొకస్త్రీ: ఏమో డాక్టరమ్మగారూ చుక్కానిలేని ఓ నావ అయిపోయింది నా జీవితం ఏదో ఒక గమ్యస్థానం పెట్టు కొన్నా దానిని జేరగలిగిన శక్తి ఏ నాడో వుడిగి పోయిందండి.

డాక్టరమ్మ: చూడమ్మా. ఒక మాట చెబుతాను వింటావా?

మరొకస్త్రీ: చెప్పండి.

డాక్టరమ్మ: నీ జీవితంలో ముఖ్యాంశం నాకు చెప్పావు. మరి నా జీవితం కూడా వింటావా?

మరొకస్త్రీ: అంతకంటేనా?

డాక్టరమ్మ: అపుడు మా అమ్మ ప్రసవించేరోజులు సీరసంగా వుందని మా నాన్న ఆస్పత్రిలో జేర్పించాడు.

(గడియారం టక టక శబ్దం చేసు కొంటూ ఆడుతూ వుంటుంది. ఆ శబ్దం దూరాన్నుంచీ వినిపిస్తూ వుంటుంది. ఒక స్త్రీఆయాస పడ్తున్న ఊర్పులు స్పష్టంగా వినిపిస్తయి.

డాక్టర్: గుసగుసగా-నర్సు.

నర్స్: సర్.

డాక్టర్: ఇంజక్షను ఇవ్వాలి.

నర్సు; సరే డాక్టరు.

(స్టౌవ్వు వెలుగుతున్న ధ్వని. ధ్వని నెమ్మదిగా ఫే డౌట్ అవుతుంది. తండ్రి బయట గదిలో చికాకుగా చేతి వ్రేళ్ళతో బల్లమీద తాటిస్తున్న ధ్వని ఫేడిన్ అవు తుంది.

తండ్రి: భగవంతుడా నాకు ప్రత్యక్షి ప్రసాదించు మళ్ళీ చేతి వ్రేళ్ళతో బల్ల



మీద తాకిస్తూ వుంటాం. ఆ ధ్వని ఫేడౌట్ అవుతుంది.

డాక్టర్: ఏమయ్యా చెయ్యి. ఆ ఇంజక్షను ఇస్తాను.

(తండ్రి ఉన్న బయట గదిలోనికి హడావుడిగా నర్సు ప్రవేశిస్తుంది. అడుగుల చప్పుడు.

నర్సు: సుఖప్రసవం అయిందండీ.

తండ్రి: ఆతురతగా: (ఏ బిడ్డ?)

నర్సు: (ఆడపిల్ల.)

* * *

తండ్రి రాము.

జోలపాట సంగీతం

మిక్స్ ఇన్.

బొమ్మలాట సంగీత ,

సంగీతం జరుగుతూ ఉండగా.

చిన్నపిల్ల: అయ్యయ్యో....అమ్మా—అమ్మా!

తల్లి: (ప్రవేశించి) ఏమిటే తల్లీ?

చిన్నపిల్ల: నా బొమ్మ చెయ్యి ఎవ్వరో విరగ్గొట్టారే. చూడమ్మా నా బొమ్మ తల్లి ఎట్లా ఏడుస్తూ వుందో. .(బొమ్మ తో) ఊరుకో అమ్మా. నా తల్లివి గదూ! నీ చెయ్యి నే బాగు చేస్తాగా ...అమ్మా కాస్త సూది, దారం తెచ్చిపెట్టవే!

తల్లి: ఎందుకే?

చిన్నపిల్ల: ఎందుకేమిటే అమ్మా! నా బొమ్మతల్లి అట్లా ఏడుస్తూ కూచుంటే చూస్తూ ఊరుకోమంటావా? కుట్టి బాగు చేస్తా.

తల్లి; అట్లాగే తెచ్చిస్తాగాని చేతుల్లో గుచ్చుకొనేవు.

చిన్నపిల్ల: నేనెందుకు గుచ్చుకుంటా! నాకా మాత్రం తెలియదా ఏమిటి?

(బొమ్మలాట సంగీతం)

మిక్స్ ఇన్

అచ్చన గాయల పాట— ఒక ఓ చెలియా!

చెమ్మ చెక్క సంగీతం....పాట.

చెమ్మ చెక్క, చేరదేసి మొగ్గ.

చెమ్మ చెక్క సంగీతం-ఫేడౌట్.

* * *

తల్లి: ఇప్పుడు దానికి పెళ్ళేమిటండీ. పదకొండో సంవత్సరం కూడా దొరకలేదింకా.

తండ్రి: మనకు కావాలనుకున్నపుడు మంచి సంబంధం వస్తుందంటే వచ్చినపుడు చేసి వెయ్యాలిగాని....

తల్లి: ఈ వయసులో దానికి పెళ్ళి చేయడం నాకు యిష్టం లేదండీ.

తండ్రి: నీ ఇష్టమేమిటే! ఈ యింట్లో నీ మాటా నా మాటా నెగ్గవలసింది నే చేసేది చేసేదే!

తల్లి; దీనికింత రగడ ఎందుకండీ! నా యిష్టం చెప్పానుగాని మీ యిష్టం వచ్చినట్లే కానీయండి దాని జాతకం ఎట్లా ఉందో?

(పెండ్లి సంగీతం)

ఆ సంగీతం మీద మంత్రాలు.

పెండ్లి సంగీతం ఫేడౌట్.

ఒకడు: (తలుపు కొడుతూ బిగ్గరగా కేకలు) ఏమండోయ్! ఏమండి-మిమ్మల్నే! ఎవ్వరండీ యింట్లో?

తండ్రి: (తలుపు తీసి) ఏమిటయ్యా?

ఒకడు: నేను మీ పురదకుడుగారి ఊరి నుండి వస్తున్నానండీ?

తండ్రి: అలాగా! ఏమిటి సంగతులు?

ఒకడు: మీ అల్లుడుగారికి ఉన్నట్లుండి జబ్బు చేసిందండీ.

తల్లి: ఆం....తగ్గిందా నాయనా!

ఒకడు: వెంటనే డాక్టరుని పిలిపించినారు. కానీ డాక్టరుగారు వచ్చేటప్పటికే...

తల్లి: (బిడ్డను కౌగలించుకొని) అమ్మా....తల్లీ....ఇక నీ గతేం కానే— (ఏడుస్తుంది)

డాక్టరమ్మ: (మరో స్త్రీతో) అమ్మతో కలిసి నేనూ ఏడ్చాను. కానీ ఆనాటికీ నా మనస్సు ఆటపాటల మీద లగ్నం అయి ఉండడం వల్లనో, ఎందువల్లనో నాకు సంబంధించిన విపత్తు. పర్యవసానం పూర్తిగా ఊహించుకోలేక పోయాను. మా ఇంటి చుట్టుపట్ల బీదవాళ్ళు చాలా మంది కాపురాలు వుంటూ ఉండే వాళ్ళు. నేను పెద్దదాన్నవుతున్నకొద్దీ ఆట పాటల మీద మమకారం తగ్గి ఆ బీద జనానికి సేవ చెయ్యటంలో నా మనస్సు నాకు తెలియకుండానే లగ్నం అయింది. ముఖ్యంగా ఆ కుటుంబాలలో ఎవరు మంచాన పడినా నేను వెళ్ళి సపర్యలు చేస్తూ ఉండేదాన్ని.

నాతో పాటు నా తరువాత పుట్టిన తమ్ముడు కూడా పెద్దవాడయినాడు. వాడి సలహా మీద నాన్న నాకొక కుట్టుమిషను కొని యిచ్చాడు. ఆ మిషను మీద వాళ్ళకు గుడ్డలు కుట్టిస్తూ ఉండేదాన్ని. ఆ పని నాకు ఆహ్లాదకరంగా ఉండేది. ఎందుకనో కొత్త గుడ్డలు కుట్టిందానికంటే చిరిగిన గుడ్డలకు మాసికలు వేయడమే నాకు మనోరంజకంగా ఉండేది. ఒకరోజు....

(మిషను కుడుతున్న ధ్వని....అకస్మాత్తుగా బయట నుంచి మాటలు విన్పిస్తాయి. మిషన్ కుట్టడం ఆపి ఆమె వింటూ ఉంటుంది)

కుమా: అవును నాన్నా! అక్కతో ఎన్నాళ్ళీ వూడిగం చేయించుకుంటూ ఉండాం. అందరికి మల్లేనే అక్కకి మాత్రం సుఖంగా బ్రతకాలని వుండదూ. ఆమె సుఖంగా జీవించాలని అనువయిన వాతావరణం సృష్టించవలసిన బాధ్యత మన మీద లేదూ?

తండ్రి: అందుకని ఏం చెయ్యమంటావురా! విధి వ్రాత ఎవ్వరు తప్పిస్తారురా?

కుమా: విధి వ్రాత ఎక్కడుంది నాన్నా? అక్కకు మళ్ళీ పెళ్ళి చేస్తే అదే విధి వ్రాత అవుతుంది.

తండ్రి: ఏమన్నావురా?

కుమా: తప్పేమున్నది నాన్నా? స్త్రీలు ఇపుడెంతమంది ద్వితీయ వివాహం చేసుకోవడం లేదు?

తండ్రి: ఎవ్వరో నీతి జాతీ లేనివాళ్ళు వివాహం చేసుకొంటున్నారని నాకు చెప్పొచ్చావురా? పరువూ ప్రతిష్ఠ ఉండక్కర్లా?

కుమా: ఒక అమాయక ప్రాణాన్ని హింస పెట్టే పరువు ఎన్నాళ్ళు దక్కించుకుంటారు?

తండ్రి: నోరుముయ్.

కుమా: అక్కకు వివాహం చేసి తీరాల్సిందే.

తండ్రి: వెధవా? (పెళ్ళున చెంప దెబ్బ వేస్తారు)

కూతురు: (ప్రవేశించి) నాన్నా?

తండ్రి: ఏం? ఇదంతా నువ్వే చేసి ఉంటావు. వాడికి పురెక్కించి నా మీదకు పంపి, ఏమీ ఎరగని నంగనాచికి మల్లే మిషన్ ముందేసుకొని కూరున్నావా?

కూతురు. లేదునాన్నా.

తండ్రి: ఏమిటి లేదు?

కూతురు: తమ్ముడికి తెలియక అన్నాడు. నాకు వివాహం చేసుకోవాలని లేదు....చేసుకోను నాన్నా.

కుమా: అస్తమానం ఇంట్లో కూర్చుని ఏదో ఒకపని చేసుకొనే అక్కకేంతెలుసు నాన్నా? ప్రపంచం ఎట్లా నడుస్తున్నదని? ఆమెకు తెలియనపుడు అన్న శ్రేయస్సు కోరి తెలియచెప్పి మెప్పించాలి.

తండ్రి: నువ్వు నోరు మూస్తావా.

కుమా: నే నీ యింట్లో ఉన్నంత కాలం యీ మాట అనేదే!

తండ్రి: అయితే 'పో' .... ఇప్పుడె ఒక్కక్షణం ఉండడానికి వీలులేదు. పో, పోవేం....(గెంటివేస్తుంటాడు).

కూతురు: నాన్నా....తమ్ముడేమంటే ఏం నాన్నా? నా ఉద్దేశం చెప్పాను గదా అది మారదు.

తండ్రి: మా అమ్మ....మా తల్లేకావాలంటే భారతం భాగవతం చదువుకో అమ్మా. నేను కాదన్నానా?



డాక్టరమ్మ: నేను ఎంత బ్రతిమాలినా ఇటువంటి ఇంట్లో నేను ఉండనే ఉండనని తమ్ముడు ఇల్లువిడిచి వెళ్ళిపోయాడు, ఆ రాత్రి నాకు నిద్ర పట్టలేదు. సత్కాలక్షేపం మనస్సుకు శాంతిని చేకూరుస్తుందేమోనని భాగవతం తీస్తాను.

భాగవతం తీసి పేజీలు తిరగవేస్తున్న ధ్వని....చదువుతుంది.

ఓ కమలాక్ష యా వరద
యా ప్రతిపక్ష విపక్షదూర కు
య్యో కలియోగి సంద్య సుగు
ణోత్తమ, యీశరణాగతామరా
మోకపా మో మునీశ్వరమ
నోహర యోవిమల ప్రభావ రా
వే కరుణింపవే, తలప
వేశరణార్థిం నన్ను గావవే.
లావొక్కింతయు లేదు దైర్యమువిలో
లంబయ్యె ప్రాణంబులా
ఠావుల్ దప్పెను మూర్ఛవచ్చె తనువున్
డస్సెన్ శ్రమంబయ్యెడిన్
నీవే తప్ప నితఃపరం బెరుగ మ
న్నింపం దగుంనను నిన్
రావే ఈశ్వర కావవే వరద సం
రక్షించు భద్రాత్మకా.

ఆవేశంతో కరగిపోయి తన్మయత్వంలో మునిగిపోయి ఏడుస్తూ పడుకుంటుంది. మనస్సు స్వర్గలోకంలో విహరిస్తుంది. ఒక గొంతు వినిపిస్తుంది.

గొంతు: బిడ్డా నీవు విచారపడవలసినదేమీలేదు. నీవు మానవసేవకు జీవితం అంకితం చేయవలసినదానివి. నీకు జీవితంలో తటస్థపడే సంఘటనలన్నీ విన్నందుకు పురికొల్పేవే ధైర్యంగా ముందుకు నడువు. నీ భవిష్యత్ నీ చెతుల్లోనే ఉంది.

కూతురు: (తన్మయత్వంతో) స్వామీ ధన్యురాలను స్వామీ.

డాక్టరమ్మ: మరో స్త్రీతో భగవదాదేశానికి తగినట్లు కొన్నాళ్ళకు నా తమ్ముని దగ్గర నుంచి కబురొచ్చింది.

పోస్టుమన్: (సైకిల్ బెల్ కొడుతూ) పోస్టుమన్ (అడుగుల చప్పుడు)

పోస్టుమన్: ఉత్తరం అమ్మా. మీ పేరే వచ్చింది.

తల్లి: (ప్రవేశం) ఎక్కడనుంచే.

కూతురు: తమ్ముడి దగ్గరనుంచి.

తల్లి: నా బాబు దగ్గర నుంచా? ఎక్కడున్నాడమ్మా? ఏం రాశాడు?

కూతురు; (వినమ్మా.)

కుమారునిగొంతు: "అక్కా!"

నేను ఢిల్లీలో వుంటున్నాను. నిన్ననే సైన్యంలో చేరాను. కులాసాగానే వున్నాను. నన్ను గురించి దిగులు పడవద్దని అమ్మతో చెప్పు.

ఇక్కడ వున్నా నేను నీ సంగతే ఆలోచిస్తున్నాను. ఇప్పుడు నీవు జీవితం గడుపుతున్న పద్ధతి నాకేమాత్రం ఇష్టంగా లేదక్కా, నువ్వు వివాహం చేసుకోవచ్చు మానవచ్చు. కాని ఇప్పుడు నీవు జీవిస్తున్న పద్ధతిని భగవంతుడు నీ కిచ్చిన శక్తి కార్యరూపం ధరించక చివరకు నిన్నే తినివేస్తుందని నా నమ్మకం.

నీవు ఇవ్వటిమంచీ నిన భోష్యలను అతిక్రించటం. చిరిగిన బట్టలకు మాసికలు వెయ్యటం నరదా. దీని గురించి ఆలోచించి నప్పుడల్లా నాకు ఒకటి తోస్తూ వుండక్కా. నీవు డాక్టరుగా బహుళంగుల రాణించగలవని నాకు అనిపిస్తూ వుంది. డాక్టరు పరీక్షకు చదువు నీవు కోరేమానవ సేవకు కూడా ఎక్కువ అవకాశం లభిస్తుంది. శక్తి సామర్ధ్యాలు వుండి నీ జీవితం వృధా అవుతుంటే చూడలేక ఈ మాట చెపుతున్నాను అమ్మా. నీ చదువుకు కావలసిన డబ్బు నేను పంపుతాను.

నా సలహా పాటిస్తావు అనుకుంటాను అమ్మవి అడిగానని చెప్పు....

తల్లి: బాబూ....నిన్ను ఇంట్లో అట్టి పెట్టుకునే శక్తి నాకు లేకపోయింది. అక్కడైనా సుఖంగా వుండు నాయనా. (ఏడుస్తుంది.)

కూతురు: ఊరుకో అమ్మా!

తల్లి: చూడు తల్లీ భగవంతుడు తమ్ముడికి ఈ కోరిక ఎందుకు కలిగించాడో నువ్వు తప్పకుండా డాక్టరు చదువు....నీకే కష్టం వచ్చినా నేను అడ్డుకుంటాను.

కూతురు: అమ్మా! (కావిలించుకుని ఆనందాశ్రువులు రాలుస్తుంది) తమ్ముడి కోరిక చెల్లిస్తానమ్మా!

(సంగీతం)

(క్షణం విశ్రాంతి)

Dean: Mr. Chancellor. I present to you the candidates who have qualified themselves, to the degree of Bachelor of Arts in this University' I request you, Sir, to Confer the same on these candidetees.

Chanceilor: By the power rested in me as chancellor of the University, I confer on you the degree of Bachelor of Arts of this University and order you to glore yourself worthy of this degree.

Dean: M. Janaki Devi (గోల్డు మెడలు) Gold Medal for having come first in the University.

(కరతాళ ధ్వనులు)

* * *

(విరామ సంగీతం)

జానకీదేవి: నమస్కారం ప్రిన్సిపాల్ గారూ!

ప్రిన్సిపాల్: కంగ్రాచ్యులేషన్స్ జానకీదేవీ!

జానకీదేవి: క్షమించండి. మీకు ఏ విధంగా నా కృతజ్ఞత తెలుపుకోవాలో తోచకుండా వుంది. ఇన్నాళ్ళూ మీరు నా పట్ల చూపిన శ్రద్ధా, వాత్సల్యాలే నా ఆశయన కట్టుకోటలుగా నిలిచి ఈ నా విజయానికి కారణాలైనవి. మీకు ఆజన్మాంతం కృతజ్ఞురాలను.

ప్రిన్సిపాల్: దానిదేముంది గాని, ఇంక ఏం చేయదలిచావు?

జానకీదేవి: ఏం చేయమంటారో మీరే చెప్పండి?

ప్రిన్సిపాల్: నీకు చిన్నప్పటి నుంచీ సంఘసేవ చెయ్యాలనే ఉత్సాహం వున్నదని విన్నాను.

జానకీదేవి: (తనలో తాను) చిన్నప్పటి నుంచీ....(బిగ్గరగా) ఎవ్వరు చెప్పారండి మీతో?

ప్రిన్సిపాల్: నువ్వీ కాలేజీలో చేరినప్పుడు నీ సోదరుడు ఢిల్లీ నుంచి నాకు ఉత్తరం వ్రాశాడమ్మా!

జానకీదేవి: అయితే....?

ప్రిన్సిపాల్: అవునమ్మా! నీవిషయం నాకు తెలుసు. నువ్వేమీ విచార పడవలసిన అవసరం లేదు. మానవ సేవ చెయడానికి తగిన అవకాశాన్ని భగవంతుడు నీకు కల్పించాడు. ఈ వృత్తితో డబ్బేదో వస్తుంది. రాకపోదు. కాని మానవసేవ ముఖ్యంగా మనస్సులో పెట్టుకో అమ్మా! ఈ మాట యివ్వడం కంటే నువ్వు నాకు చూపవలసిన కృతజ్ఞత ఏమీ లేదు.

జానకీదేవి: అట్లాగేనండీ!

డాక్టరమ్మ: ఇదమ్మా నా విషయం. నా జీవితం పూల సెజ్జ అని నీవు అనుకుంటున్నావు. అలా కాదు. ఈ విశ్వంలోకి జీవులు పుడుతున్నాయి. నశిస్తున్నాయి. అది నిరంతరం జరిగేదే! ఐతే ప్రతి జీవీ సాధించవలసిన ఆదర్శం ఒకటి భగవంతునిచేత నిర్దేశించబడి వుంది. ఆ ఆదర్శంతో పాటు మానవునికి స్వతంత్రేచ్ఛ కూడా వుంటుంది కనుక, ఆ ఆదర్శం తెలుసుకోలేక కొన్నాళ్ల తికమక పడవచ్చు. అప్పుడు సవ్యమార్గానికి త్రిప్పటానికిగాను భగవంతుడు కొన్ని సంఘటనలను మన జీవితాలలోకి ప్రవేశ పెట్టవచ్చు. మన జన్మకు కారణమైన ఆదర్శం ఆ పరిస్థితుల్లో దృగ్గోచరం అయివుండలేవు కనుక, ఈ సంఘటనల ప్రయోజనం తెలుసుకోలేక మనస్సులు వికలం కావచ్చు. మనం తాత్కాలికంగా విషాదానికి గురి కావచ్చు. ఆ విషాదం మన అజ్ఞానంవల్ల పుట్టిందమ్మా! విషాదానికి లోనవకుండా ఎవరు విముక్తిని సాధించ గలిగారు? మనకు కనువిప్పు కలిగినప్పుడు ఈ విషాద సంఘటనల రూపు మారిపోయి. వారి ప్రయోజనాన్ని గ్రహించి జీవితాన్ని గమ్యస్థానం వైపు నిర్వివాదంగా నడుపుకో గలుగుతాం. ఈ మన జీవితాలలో, మనలను ఎదుర్కొనే ప్రతి సంఘటనా, పైకి ఎంతవిషాదకరమైనదిగా కనిపించినా, మన పురోభివృద్ధికి ఉపకరించేదే....ఈ విషయం తెలుసుకొని ప్రవర్తించకపోతే భగవదపచారం చేసిన పాపులమవుతాం తల్లీ! భగవంతుడు నిర్దేశించిన ఆదర్శానికి విముఖత్వం చూపటం మనం చెయ్యొచ్చా అమ్మా!

మరొక స్త్రీ మరి నన్నిప్పుడేం చెయ్యమంటారు డాక్టరమ్మగారూ?

డాక్టరమ్మ: అది నీవే నిర్ణయించు కోవాలమ్మా....కొన్నాళ్ళు ఓపిక పడితే నీ భర్త పశ్చాత్తాప పడి, నిన్ను ఆదరించ వచ్చు కదా!

మరొక స్త్రీ: అది అసంభవం.

డాక్టరమ్మ: ఎందుకని?

మరొక స్త్రీ: సుధాదేవికి ఇప్పుడు యిద్దరు పిల్లలు. కృపానిధిగారు ఆమే యిప్పుడు కలిసి జీవిస్తున్నారు.

డాక్టరమ్మ: ఈ మధ్య వారి దగ్గర నుంచి వర్తమానం ఏమీ రాలేదా

మరొక స్త్రీ: రాకేం? వస్తూనే వుంటాయ్. సుధాదేవిని విడిచి పెట్టటం అనేది పొసిగే పని కాదనీ, ఇష్టమయితే నేను కూడా వచ్చి వుండవచ్చనీ మా యిద్దరినీ రెండు కండ్లుగా చూసుకుంటాననీ కబురు పంపుతూ వుంటారు

డాక్టరమ్మ: నీ ఉద్దేశం ఏమిటమ్మా?

మరొక స్త్రీ: ఇంకే స్త్రీ అయినా అలా వుండగలదేమో గానీ, నేను వుండలేను డాక్టరమ్మగారూ! అది నా స్వభావానికి పూర్తిగా విరుద్ధం. ఆ సంగతి తలుచుకుంటేనే నాకు తపన పుట్టుకొస్తుంది.... పైగా నా పేర కొంత ఆస్తి వుంది.... కృపానిధిగారికి ఎప్పుడూ డబ్బు అవుసరమే! దాన్ని అనుభవించడానికి పిలుస్తున్నారనే అనుమానం కూడా వుంది.

(ఫోను మ్రోగుతుంది)

డాక్టరమ్మ: (రిసీవర్ తీసుకుని) హల్లో!....

కృపానిధి: (అవతలి నుంచి) నేను కృపానిధిననండీ! నా భార్య ఆస్పత్రి నుంచి విడుదలై మీ యింటికి వచ్చిందని విన్నాను.

డాక్టరమ్మ: అవును, ఇక్కడే ఉంది.

కృపానిధి: కాస్త ఫోనుదగ్గరకు పిలుస్తారా?

డాక్టరమ్మ: ఒక్కక్షణం వుండండి. (మరొక స్త్రీతో, మీ వారు...

మరొక స్త్రీ: (రిసీవర్ తీసుకుని—హల్లో).

కృపానిధి: నేనే, నీవు ఆస్పత్రిలో తేరావని తెలిసి చూసిపోదామని వచ్చాను. కులాసాయేనా?

మరొక స్త్రీ: స్వస్థుగా ఉన్నాను.

కృపానిధి: ఈ గొడవంతా దేనికి? వచ్చి నాతో ఉండకూడదా? మీ ఇద్దరినీ రెండు కండ్లుగా చూసుకుంటాను.

మరొక స్త్రీ: అది జరిగేపని కాదు లెండి.

కృపానిధి: నా మీద కోపమా?

మరొక స్త్రీ: నాకు ఎవ్వరిమీదా కోపం లేదు. కాకపోతే మీరూ అందరితో పాటే అంతకంటే నేను చెప్పవలసిందేమీలేదు. ఉంటాను.

(ఫోను పెట్టివేస్తుంది)

డాక్టరమ్మ: ఏమి నిర్ణయించుకున్నావమ్మా?

మరొక స్త్రీ: ఈ సంఘంలో మాకు మల్లె దారీ తెన్నూ తెలియక అల్లాడిపోతున్న స్త్రీలు ఎంతమంది ఉన్నారో, వారికి సహాయం చెయ్యటానికి నా జీవితం అంకితం చెయ్యదలచుకున్నా డాక్టరమ్మ గారూ....

డాక్టరమ్మ: మనం ఏం పనికి పూనుకున్నా, ఈ పని మన స్వభావానికి అనుకూలమైనదా, కాదా అని తేల్చుకునే దిగాలమ్మా. లేకపోతే తరువాత పశ్చాత్తాప్పడవలసి వస్తుంది.

మరొక స్త్రీ: మీ రిన్నిసార్లు చెప్పాలా డాక్టరమ్మగారూ. మీ మాటలు విన్న తరువాత నా మనస్సు వికసించిందనే చెప్పవలసి వస్తుంది ఇప్పుడు నాకు బాధ అనేదే లేదు. జీవిత గమనానికి ఇన్ని రహదార్లు ఉండగా, వెనుకదారి మూసి వేయబడిందని విచారించటం వెర్రిగా తోస్తూవుంది. పైగా ఏ దారి ఎటువంటిదో నడిస్తేగాని తెలియదాయె.

డాక్టరమ్మ: మంచిదమ్మా. అయితే నా దొక సలహా.

మరొక స్త్రీ: చెప్పండి డాక్టరమ్మ గారూ, శిరసావహిస్తాను.

డాక్టరమ్మ: ఇప్పుడు నా చిన్నతనంలో వున్నట్లుగా కాక స్త్రీలకు అనేక జీవనావకాశాలు ఉన్నాయమ్మా! ముఖ్యంగా ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక దేశ సేవికను అప్పాయింట్ చేస్తున్నారు. గ్రామాల్లోని తోడిస్త్రీలకు తోడ్పడి, వారి జీవితాలకు వికాసం కలిగించటమే మీరు నెరవేర్చవలసిన పని. నీకు అభ్యంతరం లేకపోతే ఆ ఉద్యోగంకోసం ప్రయత్నిస్తాను.

మరొక స్త్రీ: అంతకంటే నాకు కావలసిందేమిటి డాక్టరమ్మగారూ?

డాక్టరమ్మ: నీకు శుభం కలగాలని కోరుతున్నాను.

మరొక స్త్రీ: దురదృష్టవంతులైన స్త్రీలకు వెలుగును ప్రసాదించిన మీరు చిరకాలం వర్ధిల్లాలి....

